క్లుప్తంగా

విరాళం అందజేత



మహాముత్తారం: మండలంలోని వజినేపల్లిలో గ్రామస్తులు, నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునిల్‌రెడ్డి నిర్వహణ కమిటీ సభ్యులకు రూ.5వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్, గ్రామకమిటీ అధ్యక్షులు మహేష్, నాయకులు రాకేష్, సంతోష్, సుమన్, దుర్గయ్య, రమేష్, ప్రశాంత్, రజినీకాంత్ పాల్గొన్నారు.

సఫాయి సిబ్బందికి వైద్య పరీక్షలు



మల్హర్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మల్లారం గ్రామపంచాయతీలో పని చేస్తున్న సఫాయి సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించినట్లు కార్యదర్శి రాజు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మల్లారం సబ్ సెంటర్‌లో సిబ్బందిని పరీక్షించి, టీటీ వేయించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



మొగుళ్లపల్లి: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని ఎస్సై శ్రీధర్ అన్నారు. బుధవారం కాసులపహాడ్‌లో ప్రజలు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల సంఖ్యను తగ్గుతుందన్నారు. నిందితులు నిఘా నుంచి తప్పించుకోలేరని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుంటి లక్ష్మి, ఉపసర్పంచ్, పాలకవర్గం పాల్గొన్నారు.

పాఠశాలలకు ట్యాబ్‌ల పంపిణీ



భూపాలపల్లి అర్బన్ : జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలకు 303 ట్యాబ్‌లను బుధవారం పంపిణీ చేశారు. డీఈఓ కార్యాలయంలో ఏఎంఓ కాగిత లక్ష్మణ్ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ ట్యాబ్‌లలో విద్యార్థుల వివరాలను నమోదు చేస్తూ సక్రమంగా వినియోగించాలని ఉపాధ్యాయులను సూచించారు. బోధన, బోధనేతర విషయాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు జుమ్మునాయక్, రాజగోపాల్, కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

కాటారం: మండలంలోని బయ్యారంలో మహిళా కాంగ్రెస్ గ్రామ కమిటీని బుధవారం ఎన్నుకున్నట్లు మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరీ తెలిపారు. అధ్యక్షురాలిగా ఇనుగాల పూలమ్మ, ఉపాధ్యక్షురాలిగా చిర్ర శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా బొల్లి సమ్మక్క, కోశాధికారిగా చిర్ర స్వప్న, కార్యదర్శిగా కనకం రాజమణి, అధికార ప్రతినిధిగా ఇనుగాల శిరీషను ఎన్నుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాంపెల్లి సంధ్య, నాయకులు సురేందర్, జాగిరి రాజబాబు, మేడిపల్లి కిరణ్, ఐలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

మహదేవపూర్: మండల పరిషత్ కార్యాలయ భవనం నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి అధికారులను ఆదేశించారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ నూతన భవనాన్ని బుధవారం ఆమె సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భవన నిర్మాణం పూర్తయిందని, ఫర్నిచర్ పనులు ఈనెలలో పూర్తి చేస్తామని ఎంపీడీఓ రవీంద్రనాథ్ వివరించారు. ఆమె వెంట ఎంపీపీ రాణిబాయి, ఎంపీఓ ప్రసాద్, శ్రీధర్‌బాబు, రామరావు, గీతబాయి, తదితరులు ఉన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం



మొగుళ్లపల్లి : గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో యోగా చేస్తున్న సిబ్బంది

కాటారం: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది యోగా చేశారు. కాటారం గ్రామపంచాయితీ పరిధిలో ఉపాధిహామీ కూలీలతో కలిసి ఎంపీటీసీ తోట జనార్దన్, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ యోగా చేయగా, కాటారం జడ్పీహెచ్ఎస్‌లో పీడీ రమేశ్ విద్యార్థులతో యోగా చేసి యోగా గూర్చి వివరించారు. కార్యక్రమంలో ఏపీఓ వెంకన్న, పంచాయితీ కార్యదర్శి షగీర్‌ఖాన్, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి : మండలకేంద్రం, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సర్పంచ్‌లు మాట్లాడుతూ యోగా చేయడంతో మానసిక ప్రశాంత, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చిట్యాల: చిట్యాల మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలో ఆయా ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

మహాముత్తారం: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని మండల వైద్యాధికారి సందీప్ అన్నారు.స్థానిక పీహెచ్‌సీలో కేజీబీవి విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సందీప్, అరుణ, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు వైద్యసిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

మల్హర్: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని యోగా గురువులు, తాడిచర్ల జిల్లాపరిషత్ పాఠశాల హెచ్ఎం కుమారస్వామి, కార్యదర్శులు నరేష్, రాజులు అన్నారు. మండలంలోని తాడిచర్ల, వల్లెకుంట, మల్లారం, ఎడ్లపల్లి తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, ఇతర ఖాళీ ప్రదేశాల్లో యోగ దినోత్సవ వేడకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.



కాటారం : ఉపాధికూలీలతో కలిసి యోగా చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



చిట్యాల: ప్రభుత్వ పాఠశాలలో..

బీజేపీ కార్యాలయంలో..

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులకు కార్యకర్తలకు శ్రీ పరివార్ యోగా గురూజీ కుమార్ బాబూజీ యోగాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గురూజీ కుమార్ మాట్లాడుతూ నిత్యజీవితంలో యోగా వలన కలిగే లాభాలు శారీరక రుగ్మతలు మానసిక బాధల నుంచి విముక్తి పొందడానికి, యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్, యోగా ప్రముఖ్ దొంగల రాజేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండల కేంద్రంలో సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ప్రతి ఒక్కరు యోగా ధ్యానం చేయడంతో మనసు ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు, కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహాముత్తారం : యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు, వైద్య సిబ్బంది



మల్హర్ : ఎడ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు



భూపాలపల్లి రూరల్ : బీజేపీ కార్యాలయంలో యోగా చేస్తున్న బీజేపీ నాయకులు



మహాముత్తారం : విద్యార్థులతో యోగాసనాలు వేయిస్తున్న ఉపాధ్యాయులు

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా
- ఏఓ దామోదరస్వామికి వినతి

ఏటూరునాగారం: మండలంలోని ఆకులవారిఘణపురం శివారులోని వ్యవసాయ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్న వారు, గిరిజనులు, గిరిజనేతరుల మధ్య వివాదాలు సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు, సీపీఐ మండల కార్యదర్శి నాసర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఎదుట భూ బాధిత రైతులు, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐటీడీఏ ఏఓ దామోదరస్వామికి అందజేశారు. అనంతరం రఘు, నాసర్ మాట్లాడుతూ ఆకులవారిఘణపురం 209 సర్వే నంబర్ గల భూమిని 50 సంవత్సరాలుగా స్థానికంగా ఉన్న ఎస్సీ, బీసీ కులాలకు చెందిన అనేక మంది రైతులు వ్యవసాయ చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈనెల 18న బడే సులోచన, బొల్లెం సారయ్య, బండ గణేష్, లింగాల చంద్రయ్య, సోయం మురళి, కుడుముల సంపత్ ఉద్దేశ్వపూర్వకంగా బూటారం, ముల్లకట్ట, రాంపూర్ గ్రామానికి చెందిన కొందరు గిరిజనులను పై వ్యక్తులు ముందు ఉండి నడిపించి మీకు పట్టాలు వస్తాయని తప్పుదోవ పట్టించి ఎస్సీ, బీసీల భూముల్లో బలవంతంగా గుడిసెలు వేస్తున్నారు. ఈ గుడిసెలను రైతులు అడ్డుకున్నారు. ఇలా గిరిజనులు, గిరిజనేతరుల మధ్య వివాదాలు సృష్టిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో రామటెంకి సమ్మయ్య, కొండాయి సమ్మయ్య, కొండాయి కృష్ణ, మాచర్ల వెంకటేశ్వర్లు, సూరయ్య, సత్యం, సావిత్రి, గాదె శంకరాచారి, సదానందం, కొమురయ్య, దుర్గం రాజు, కుమ్మరి రమణమ్మ, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



ఐటీడీఏ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్సీ, బీసీ రైతులు, నాయకులు

బీజేపీ మహాసభను విజయవంతం చేయాలి



సభాస్థలాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలో గురువారం జరిగే బీజేపీ నిర్వహించే మహాసభను విజయవంతం చేయాలని పార్టీ అర్బన్ అధ్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవస్థానం సమీపంలోని ఐటీఐ కళాశాల ప్రక్కన నిర్వహించబోయే సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్న బూత్ కమిటీలు శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లు మండల, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, మహిళా మోర్చా నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, పార్టీ అభిమానులు, సానుభూతిపరులు, రైతులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు సభలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్‌రెడ్డి, అర్బన్ ఉపాధ్యక్షులు కోరె సుధాకర్, తోట ఓదెలు, కరివేద మనోహర్‌రెడ్డి, జోగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక పూజలు

భూపాలపల్లి అర్బన్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆధ్యాత్మిక దినోత్సవాన్ని బుధవారం జిల్లా కేంద్రంలోని బెతస్దా చర్చిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలకు స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల కోసం ప్రభుత్వం చేసిన అభివృద్ధి, చర్చిలకు విడుదల చేసిన నిధుల గురించి ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణిసిద్ధు, వైస్‌చైర్మన్ హరిబాబు, డీఎండబ్ల్యూఓ సునిత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పరామర్శ



మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పుట్ట మధు

మల్హర్: మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన చింతల స్వర్ణాకర్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మంథని నియోజక వర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మండలంలోని పాత రుద్రారం గ్రామానికి చెందిన జాడి లక్ష్మికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.34వేలు మంజూరైంది. జెడ్పీ చైర్మన్ పుట్ట మధు లబ్ధిదారునికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, యాద గిరిరావు, నారయణ తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం : మండలకేంద్రానికి చెందిన చీకట్ల మధునమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలు కుటుంబసభ్యులను బుధవారం జెడ్పీచైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, రైతుసమితి మండలాధ్యక్షుడు మార్క రాము, మాజీ జెడ్పీటీసీ రాజిరెడ్డి, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాదారపు స్వామి, ఎంపీటీసీ శ్రీపతి సురేష్, మాజీ సర్పంచ్ చీకట్ల లింగయ్య ఉన్నారు.

మహాముత్తారం : మండలంలోని కొర్లకుంటకు చెందిన చేరాల అశోక్, తైనేని సమ్మయ్య ఇటీవల మృతి చెందారు. వీరి కుటుంబ సభ్యులను బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీజేపీ నాయకులు పూర్ణచందర్, సంజీవ్, మహేష్, విగ్నేష్, రాకేష్, సంతోష్, సుమన్, దుర్గయ్య, రమేష్, ప్రశాంత్, రజినీకాంత్ తదితరులు ఉన్నారు.

మేడారంలో బీజేపీ బైక్ ర్యాలీ

ఎస్ఎస్ తాడ్వాయి : మండలంలోని మేడారంలో బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జనసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల తీరుపై బైక్ ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మాదాసి శ్రీకాంత్, నాయకులు లక్ష్మణ్, సిద్దబోయిన పాపారావు, జంగా హనుమంతారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ములుగు రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ ములుగు పట్టణ కార్యదర్శి మమాన్‌యాదవ్ అన్నారు. బుధవారం డీఈఓ పాణినికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రైవేటులో అధిక ఫీజులు వసూలు చేయడంతో నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖ అధికారులు తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పాల్గొన్నారు.

రైతులు తొందరపడొద్దు

మల్హర్: తొలకరి వానకు విత్తనాలు విత్తుకోవడానికి రైతులు తొందరపడొద్దని ఏఓ ముంజ మహేష్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం వానాకాలంలో సాధారణ వర్షపాతం ఇంకా నమోదు కాలేదన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వివిధ పంటలు విత్తుకోవడానికి సమయం దాటి పోలేదని వివరించారు. స్వల్ప కాలిక రకాలు సాగుకి ఇంక సమయం ఉందన్నారు. నేరుగా విత్తు పద్ధతులు (దమ్ము చేసి లేదా దమ్ము చేయకుండా) చేసే వారు వర్షపాతం నమోదు అయ్యే వరకు చూడాలని స్పష్టం చేశారు. పత్తిలో కంది, పెసర, మినుములు, వేరుశనగ, ఆముదం ఇతర పంటలతో అంతర పంటగా సాగు చేయవచ్చన్నారు. సరైన యాజమన్య పద్ధతులు చేపట్టడం ద్వారా ఆగస్ట్ 15 వరకు కందిని సాగు చేసుకోవచ్చని వెల్లడించారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

చిట్యాల: మండలంలోని ఫర్టిలైజర్ షాపుల్లో నకిలీ విత్తనాలు, క్రిమిసంహారక మందులు అమ్మి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎండీ.షాఖాన్ అన్నారు. బుధవారం మండలం కేంద్రంలోని రైతు ఆగ్రోస్ సేవా కేంద్రంలో తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో రైతులు వేసే పంట విత్తనాలను ఫర్టిలైజర్ షాపుల్లో కొనుగోలు చేసే క్రమంలో రశీదుతో పాటు విత్తనాలను చూసి కొనుగోలు చేయాలని కోరారు. మండలంలో ఎక్కడైనా రైతులను మోసం చేసేందుకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది లింగన్న, అస్లాం జానీ తదితరులు పాల్గొన్నారు.



ఫర్టిలైజర్ షాపులో తనిఖీ చేస్తున్న ఎస్సై ఎండీ.షాఖాన్

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దు

చిట్యాల: విద్యార్థులు పాఠశాలలో చక్కగా చదువుకుని ఉత్తమ ఫలితాలను సాధించేందుకు కృషి చేయాలని, మానసిక ఒత్తిడికి గురి కాకూడదని వాయిస్ ఫర్ గర్ల్స్ సంస్థ శిబిరం ఇన్‌చార్జ్ దాక్షాయని అన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాలలో పాఠశాలలో సఖీ లీడర్ షిప్ స్పెషల్ క్యాంప్‌ను నిర్వహించారు. పది రోజుల పాటు జరిగే ఈ క్యాంపుకు ఉమ్మడి జిల్లాలోని ములుగు, కాటారం, చిట్యాల, శాయంపేట, ధర్మసాగర్, హసన్‌పర్తి, విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు షీం టీమ్, బాల్యవివాహాల నిర్మూలన, అత్మరక్షణ, మానసిక ఒత్తిడి, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి, ట్రెయినర్స్ దీప్తి, సిరిచందన, హారిక, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న శిబిరం ఇన్‌చార్జ్ దాక్షయని

ఘనంగా ఆధ్యాత్మిక వేడుకలు



నాపాక ఆలయంలో పూజలో పాల్గొన్న జెడ్పీటీసీ సాగర్

చిట్యాల : మండలంలోని నైన్‌పాక, నవాబుపేటతో పాటు పలు గ్రామాల్లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాపాకలోని శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయంలో జెడ్పీటీసీ గొర్రె సాగర్, నవాబుపేటలోని శివాలయంలో సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.సర్పంచ్‌లు తొట్ల లక్ష్మీఐలయ్య, ఎంపీటీసీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళి

మొగుళ్లపల్లి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ అలుపెరుగని శ్రామికుడిలా పనిచేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 12వ వర్ధంతిని బుధవారం విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ యువజన సంఘం అధ్యక్షుడు చీర్లవంచ రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మహేష్, బాపురావు, శంకర్, సంతోష్, సందీప్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



మహదేవపూర్ : జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రైతుబంధు మండల కో-ఆర్డినేటర్‌గా రవీందర్‌రావు

చిట్యాల : రైతుబంధు మండల కో-ఆర్డినేటర్‌గా మండలంలోని చింతకుంట రామయ్యపల్లికి చెందిన మడికొండ రవీందర్‌రావును నియమించినట్లు రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ హింగే మహేందర్ జీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ నాకు మండల కో-ఆర్డినేటర్‌గా బాధ్యతలు ఇచ్చిన మహేందర్‌జీ, సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.



రవీందర్‌రావు

భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు

భూపాలపల్లి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని కొంపల్లిలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ కాసగాని కవిత దేవేందర్, ఎంపీటీసీ పాతూరి సంధ్య దేవేందర్, ప్రజాప్రతినిధులు, ప్రజలు హజరు కాగా పూజారి లక్ష్మణాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు

ఒడిపిలవంచలో బొడ్రాయి ప్రతిష్ఠాపన

కాటారం: మండలంలోని ఒడిపిలవంచలో బుధవారం బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భూలక్ష్మి, శ్రీలక్ష్మి సహిత గ్రామ శిల విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి హాజరై బొడ్రాయి దేవతలను దర్శించుకున్నారు. నిర్వాహకులు పుట్ట మధు, సునీల్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. మహోత్సవంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాబు, బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, శ్రీహరి, బొంతల రవి తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయిని దర్శించుకుంటున్న పుట్ట మధు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి :
9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274